# చదువు

## పురాణం సూర్యప్రకాశరావు



### 1

సీను మళ్ళీ పదవ తరగతి పరీక్ష తప్పాడు.

పత్రికలో నెంబరు కంటపడనప్పుడు తప్పినందుకు దిగులు పడ్డాడు. పత్రిక చుట్టూ మూగిన కుర్రాళ్ళంతా మూడొంతులమంది ప్రభుత్వాన్ని తిడుతూన్నప్పుడు నూటికి 80మంది తప్పారని 20మందే పాసయ్యారని తెలిసినప్పుడు పోయినవాళ్ళతో పోల్చుకుని మనస్సు సర్దుబాటు చేసుకున్నాడు. ముఖం ముడుచుకుని ఇంటికి చేరాడు.

తండ్రి అడిగిందానికి తలవంచుకునే జవాబు చెప్పాడు.

తల్లి ఈ జవాబు విని బయటకు వస్తూనే తండ్రి కొడుకుని ఆ చెంపా ఈ చెంపా వాయించటం చెంపలకు చేతులు అడ్డం పెట్టుకుంటే వీపుమీద బాదటంచూసి అడ్డుపడి కొడుకుని వంటగదిలోకి తీసుకుపోయింది.

సీను బెక్కుతూ గోడకి చేరబడి కూర్చున్నాడు.

రంగనాథం వంటగది గుమ్మంలో నిలబడి "నువ్వసలు చదివావా? ఎంతసేపూ స్నేహితులతో గోలీలాటలూ, గాలిపటాలు ఎగరెయ్యటం, గోటిబిళ్ళాటలూ తప్పించి కుదురుగా చదువుకోవటం నేనెప్పుడూ చూడలేదు. చదివితే పరీక్ష ఇలా ఎందుకు తగలడుతుంది" అంటూ రెట్టించాడు.

"చదివాను. కావలిస్తే అమ్మనడుగు"

రంగనాథం ఈ జవాబుకి ఇంకో దెబ్బ వేసేవాడేకాని భార్య జోక్యంతో ఆగిపోయాడు.

"చదివితే ఎందుకు తప్పుతావురా? చదివానని బుకాయింపెందుకూ? ఇకమీదటనైనా శ్రద్ధగా చదువు" అంది భార్య నోరు మూసుకోమని కొడుకుకు సౌజ్ఞ చేస్తూ.

అయినా సీను ఊరుకోలేదు. "నేనేకాదు. నూటికి 80మంది తప్పారు'' అనేశాడు.

"అలాగే బడుద్దాయిల్తో పోల్చుకో" అని విసుక్కుని రంగనాథం బయటికి వెళ్ళిపోయాడు.

తల్లి సామనయంగానే వచ్చచెప్పాలని చూసింది. "చూడు నాయనా మన సంసారం అంతంత మాత్రం సంసారం. బాగా చదువుకుంటే అప్పో సప్పో చేసయినా పై చదువులు చదివించవచ్చు. బాగా చదువుకుంటే మంచి ఉద్యోగాలు దొరుకుతాయి. ముందు ముందు నీ బరువు బాధ్యతలు నీకు ఏర్పడతాయి. అప్పుడు సరిపడినంత డబ్బుకావద్దూ? చదువుకోకపోతే సరిపడే సంపాదన ఎలా వస్తుంది? ఇప్పుడు మా మాటలు చేదుగానే వుంటాయి. అప్పుడు తెలిసొస్తుంది. అయ్యో అమ్మా నాన్న మాటలు వినలేదే అని. అప్పుడు విచారించి ఏం ప్రయోజనం?"

ఇంత చెప్పినా సీను జవాబు ఒక్కటే. "చదివానమ్మా...రోజుకి రెండు మూడు గంటలు చదివాను. నువ్వు చూడటంలా"

"మరి చదివితే ఎందుకు తప్పావు"

"నేను చదివినవి రాలేదు''

"అంటే పూర్తిగా చదవలేదన్నమాటేగా''

"చాలా చదివానమ్మా. చాలా చదివాను. మర్చిపోయాను. కొన్ని అర్థం కాలేదు.'' "ఎన్ని పుస్తకాలో తెలుసా?''

"వెధవ వంకలు చెప్పకు. ఈమారైనా గట్టిగా చదివి పాసుకావాలి. ఒక్క నిముషం వృధా చెయ్యకుండా చదువు''

సీను గొణుక్కుంటూ వంటగదిలోంచి ఇవతలికి వచ్చి తండ్రి ఇంట్లో లేడని నిర్ధారించుకుని వీధిలోకొచ్చాడు. వాడికి తండ్రి కొట్టిన దెబ్బలకి ఒళ్ళంతా నొప్పి చేసింది. మనస్సులో అభిమానంగా వుంది. ఈసారైనా పాసుకావాలనే పట్టుదల మొదటిసారి తప్పినప్పుడు వుంది. ఇప్పుడు ఈ వెధవ చదువు చదవకపోతే ఏం?' అని అనిపిస్తూంది. నిరుత్సాహంగా ఆలోచించుకుంటూ స్నేహితునింటికి చేరాడు. గోవిందం బయట పంచలో కూర్చుని వెక్కివెక్కి ఏడుస్తున్నాడు.

సీను దూరంలోనే ఆగిపోయాడు.

ఇంట్లోంచి గోవిందు తండ్రి గొంతు బిగ్గరగా వినిపిస్తూంది.

గోవిందూ పరీక్ష తప్పాడనీ, వాళ్ళనాన్న కొట్టే వుంటాడని సీను ఊహించాడు. నాన్న లేడు కాబట్టి తాను ఇంట్లోంచి బయటికి రాగలిగాడు. గోవిందం రాలేదు.

గోవిందు కళ్ళు నులుపుకుంటూ బెక్కుతూనే వున్నాడు.

సీను అక్కడ్నించి వెనక్కి తిరిగాడు. తిన్నగా లైబ్రరీకి పోయాడు. లైబ్రరీలో జనం పల్చగానే వున్నారు. ఓ దినపత్రిక తీసుకుని రిజల్ట్సు పడ్డ పేజీ మళ్ళీ చూసుకున్నాడు. ఆ రిజల్ట్సు పక్కనే పత్రికవాళ్ళ సంపాదకీయం కనిపించింది. వాళ్ళు విద్యార్థుల విద్యాప్రమాణాలు ఇంత ఘోరంగా పడిపోవటానికి ఉపాధ్యాయుల బాధ్యతారహిత వైఖరే కారణమనీ, 10వ తరగతివరకూ 7వతరగతి మినహాయించి మిగతా తరగతుల్లో డిటెన్షన్ పద్ధతి అమలు జరపకపోవటం మరో ముఖ్య కారణమనీ వీటి ఫలితంగానే విద్యార్థుల్లో అలసత్వం బాగా పెరిగిపోయిందనీ రాస్తూ ఈ ఘోరమైన పరిస్థితికి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించవలసి వుంటుందని హెచ్చరించారు. ఈ సంపాదకీయం చదివిన సీనుకు వారి వాదన సబబుగా అనిపించలేదు. తన మట్టుకుతాను రోజుకు రెండుమూడు గంటలు చదివాడు. అయినా తప్పాడు. అలసత్వం అంటే ఇంకా ఎక్కువసేపు చదవాలనా? ఒక విధంగా ఎక్కువసేపు చదవాల్సిన అవసరం వుందని సీనుకి అనిపించింది. 'ఎన్ని పుస్తకాలు! ఇంగ్లీషు మూడు పుస్తకాలు. తెలుగు మూడు పుస్తకాలు; హిందీ రెండుపుస్తకాలు. సోషల్ మూడు పుస్తకాలు. సైన్సు రెండు పుస్తకాలు - అంటే పధ్నాలుగు పుస్తకాలు చదవాలి. నిజమే. కాని ఏం ప్రయోజనం. అవన్నీ జ్ఞాపక ఉండొద్దూ .... అసలు మనూ చదివేవాళ్ళు లేకపోలేదు. ట్యూషన్లు పెట్టించుకొని మరీ చదివిన వాళ్ళున్నారు? గోవిందు అలా చదివినవాడే. అయినా తప్పాడు. మరి వాడిది మట్టిబుర్రా! నూటికి ఎనభై మందివి మట్టిబుర్రలే? తనమటుకు తనకి అలా చదవటం ఇష్టంలేదు. ఇంటికిరాగానే పుస్తకాలు అలమారాలో పడేసి అమ్మ పెట్టిన టిఫిన్ గబగబా నోట్లో కుక్కుకుని ఆడుకొందుకుపోయి ఇంటికి జేరుతాడు. రెండుగంటల సేపయినా ఆడుకోకపోతే హాయిగా వుండదు తనకి. అప్పటికి భోజనం పూర్తిచేసి పుస్తకాలు ముందేసుకొని రాత్రి తొమ్మిదింటి వరకూ చదివేవాడు. ఆపైన చదవలేకపోయేవాడు. నిద్ర కాచుకోలేడు. పొద్దున్నపూట రెండు గంటలసేపు చదివేవాడు. చదివినంతసేపూ శ్రద్ధగానే చదివాడు. తెలియనివి అడగటానికి మాష్టారేగతి విషయం అర్థంఅయితే సులువుగా బుర్రకి ఎక్కుతుందని అందరూ అంటారు. ఏమో! చాలామటుకు అర్థంఅయేవి కావు. బట్టీ పట్టటం తప్పించి ఇంకేం చెయ్యగలం. అందరూ అంతే? ఎన్నని బట్టీ వేయగలం? అప్పటికప్పుడు వచ్చినట్లు అనిపించినా కొన్నాళ్ళకి అవి మళ్ళీ కొత్త జవాబులుగానే అనిపిస్తూంటుంది. మరి ఇన్ని పుస్తకాలూ బట్టీ వేయాలంటే అదెలా సాధ్య పడుతుంది? తన తండ్రికి కొన్ని తెలియవు. ఆయనకి హిందీ బొత్తిగా రాదు! ఇంగ్లీషు గ్రామరూ అంతే! హిస్టరీ అడిగితే ఏదో చెబుతారుగాని, సరిగ్గా బోధపడదు. తెల్లమొహంవేస్తే నీకెందుకు ఇక్కడ్నించి ఇక్కడిదాకా కంఠతాపట్టు అని పేజీలకు పేజీల జవాబులు గుర్తుపెడతారు: తెలియనివి అడిగితె మాష్టారు విసుక్కుంటారు. మీలో ఒక్కొక్కళ్ళకి తెలియనివన్నీ తెలిసేదాకా



చెబుతూకూర్చుంటే పాఠాలు ముందుకు పోయేదెట్లారా' అంటారు. అదీ నిజమే. ఎంతో మందికి ఎన్నో తెలియవు. ఇవన్నీ బుర్రకి పట్టేదాకా చెబుతూ కూర్చుంటే ఇంత కోర్సు పూర్తయేదెట్లా? అందుకని విసుక్కునేవారు. ప్రయివేటు పెట్టి చదివించేస్తోమత తండ్రికి లేదు: పోనీ ఫలానా సబ్జక్టులో బలహీనంగా వుంటే దానిమీద ఎక్కువశ్రద్ధ చూపిద్దామంటే అవకాశం బొత్తిగా లేదు, మిగతా సబ్జక్టు వేటికవి సముద్రంలా అలివిమాలిన కోర్సు. ఇందులో అలసత్వం అనేమాట సీనుకి వికృతంగా అనిపించింది. అన్ని తరగతుల్లోను ఇంతకోర్సుతో విధిగా పాసుకావాలనే నిర్బంధం పెడితే పరిస్థితి ఇంతకంటె ఘోరాతిఘోరంగా ఉండి ఉండేది. విద్యార్థులు పదో తరగతి చేరటం అంటే విద్యార్థులకు దోతికేళ్ళు పైబడ్డా ఆశ్చర్యం లేదు. ఇందుకు మాస్టర్లను తప్పు పట్టడంకూడా బేసబబే అనిపించింది. వాళ్ళు అన్నీ చెబుతారు: ఈ ఆలోచనలన్నీ సీనుని రెచ్చగొట్టాయి. ఆ పేపరుని ఉండగాచుట్టి కిటికీలోంచి విసిరెయ్యాలన్నంత ఆవేశం వచ్చింది. ఈ పెద్దవాళ్ళంతా రాక్షసుల్లాగానూ ఈ పుస్తకాలన్నీ తన్ని నమిలేసే రాక్షసుని కోరల్లాగానూ అనిపించాయి.

ఒంటికి గాలి వేడిగా తగుల్తోంది.

తలెత్తి గడియారంవంక చూసాడు. పన్నెండయింది. మెల్లగా ఇంటికి బయల్దేరాడు. వీధి మొగలో తమ్ముడు ఎదురుపడ్డాడు. 'నీ కోసరమే వస్తున్నా. అమ్మ కంగారు పడుతూంది' అంటూ.

తన్నిచూడగానే గుమ్మంలో నిలబడ్డ తల్లి ముఖం ఇంత చేసుకుంది.

* * *

సీను పడుకున్నాడన్న మాటేగాని చెవులు తండ్రి గదివేపే వున్నాయి, తల్లితండ్రి తన గురించే మాట్లాడుకుంటున్నారు.

"వీడీజన్మలో ఈ పరీక్ష పాసవుతాడనే నమ్మకం నాకు లేదు. ప్రయివేటు పెట్టించాలన్నా ట్యుటోరియల్ కాలేజీలో చేర్పించాలన్నా నాకు శక్తిచాలదు. ఎక్కడయినాపనిలో చేర్పించేస్తే మంచిదనిపిస్తోంది. ఇంకొన్నాళ్లు పోతే ఈ అవకాశాలు కూడా దొరకవేమో అనిపిస్తోంది. ఎక్కడికక్కడ అవకాశాలు బిగిసిపోతున్నాయి"

"ఈ ఒక్క సంవత్సరం చూడండి అప్పటికి నెట్టుకురాలేకపోతే అప్పుడే ఆలోచించవచ్చు" అంది తల్లి.

"నీకు తెలియదు. వృధాగా అల్లరిచిల్లరిగా తిరిగి పాడయిపోతాడు. ఎక్కడన్నా చేర్పిస్తే బాధ్యతగా వుంటాడు. నాలుగు డబ్బులూ వస్తాయి. ఇలా డింకీలు కొడుతూ వృధాగా కాలయాపనకంటె అదే మంచిది. తీరిక సమయంలో చదువుకుని పాసవవచ్చు. చదువుకు అడ్డేముంటుంది. ఇందులో ఇంకో గొడవవుంది. ఇప్పటికింకా వీడికి అభిమానం తెలియదు. నాలుగురోజులుపోతే నేను గుమస్తా ఉద్యోగంతప్ప చెయ్యను అని ఎదురు తిరిగినా తిరగొచ్చు. బాధపడతాడు. అన్నివిధాలా ఇలా చెయ్యటమే మంచిదని నాకనిపిస్తూంది."

"ఎంతిస్తారు?"

"ఎంతోకొంత. అసలు లేనిదానికంటె నయం కదా?"

"అదేవిటండీ. వాడి భవిష్యత్తు?"

"అది వాడి అదృష్టం"

"వాడి భవిష్యత్తు...వాడిముందుగతి..." అంటూ తల్లి వాదిస్తున్నంతసేపూ సీనుకి ఆ భవిష్యత్తు అనేది అర్థం కాకపోయినా చివరికి తల్లి తండ్రి నిర్ణయానికి ఒప్పుకోవటంతో ఆ రాక్షసుడ్ని తాను హతమార్చి వాడి కోరలు పీకిపారేసినంత ఉత్సాహంతో కమ్మగా నిద్రకి జారుకున్నాడు.

## 2

సీనుకి భూషణంగారి మందుల దుకాణంలో పని కుదిరింది. నెలకు అరవై ఇస్తారు, వాళ్ళు కాఫీలు తెమ్మన్నా, సిగరెట్లు తెమ్మన్నా మంచినీళ్ళు ఇమ్మన్నా అతనికి అభిమానం లేదు.

"మందుల పేర్లు అప్పుడే తెలుస్తాయా? నాలుగురోజులు పోతే వాడే చూసుకోగలడు." అని భూషణంగారు తండ్రితో చెప్పటంవిని సీను మురిసిపోయాడు.

"కాస్త లెక్కలూ డొక్కలూ కూడా నేర్పిస్తే చదివింది మర్చిపోకుండా ... ముందు ... ముందు..." అంటూ తండ్రి నసుగుతే—

"నాలుగేళ్ళు పోనీండి. మీవాడు ఈషాపు ఒక్క చేతిమీద ఎలా సమర్థిస్తాడో మీరే చూస్తారు,"

సంతోషంతో తండ్రిముఖం విప్పారటం గమనించాడు సీను.

తండ్రి కనబర్చిన ఉత్సాహం తల్లి కనబర్చలేదు 'ఈ అమ్మకేమీ తెలియదు' అనుకున్నాడు సీను.

తండ్రి ఆమెమీద గట్టిగా విసుక్కోవటం సబబుగా అనిపించలేదు సీనుకి,

"వీడిసంగతి మీరు బొత్తిగా కనుక్కోవటం లేదు...వీడు పుస్తకం తెరవటం పూర్తిగా మానేశాడు" అని తల్లి ఫిర్యాదుచేస్తే తండ్రి అవిడమాట పట్టుకుని తన్నికేకలేస్తే సీనుకి తల్లిమీద పట్టెడుకోపం ముంచుకు వచ్చింది..

ఓ వారంరోజులు పుస్తకాలు ఎదుట పరచుకొని పేజీలు అటూ ఇటూ తిరగేస్తూ అప్పుడప్పుడు బిగ్గరగా చదువుతూ, ఆవలింతలు ఆపుకుంటూ తల్లి తండ్రి నిద్రపోయారని తెలియగానే చల్లగా మంచంమీదకు చేరుతాడు.

## 3

రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. సీను ప్రతిసంవత్సరం పరీక్షలకు కట్టి తప్పుతూనే వున్నాడు. తండ్రి వెంటబడి ప్రాధేయపడితే అదుగో ఇదుగో అని మరో నాలుగునెలలు పోనిచ్చి, ఓ పదిరూపాయలు జీతం పెంచారు భూషణంగారు. ఇప్పుడు నెలకి పదిరూపాయలు స్వంత ఖర్చుకి మినహాయించుకుని మిగతాది చేతిలోపెట్టినా తండ్రి పట్టించుకోవటంలేదు,

రెండేళ్ళయినా తల్లి మనసు తండ్రి మనస్సులా సర్దుకోలేదు.


"కుర్రమొహం సంపాదనతో సంసారం నెట్టుకొస్తున్నామనే సంతోషమేకాని వాడి భవిష్యత్తు గురించి నాకెంత బెంగగా వుందో మీకేం అర్థకావటంలేదు" అంటూ సణుగుతూనే వుంటుంది అప్పుడప్పుడు.

తండ్రి వీధిలో బిచ్చగాళ్ళతో పోల్చి, తననిచదువురాని మొద్దుగా తెల్చి. ఆమెను సర్దుబాటు చెయ్యాలని చూస్తాడు.

నెలకు రెండు సినిమాలు చూస్తూ, హాయిగా శలవు రోజుల్లో స్నేహితులతో గడుపుతూ చదువుకునే రోజుల్తో పోల్చుకుని నిట్టూర్చి తేలిక పడుతుంటాడు సీను.

తండ్రి ఇప్పుడు తన చదువు గురించి పట్టించుకోవటం పూర్తిగా మానేసాడు. అయినా అప్పుడప్పుడు సీనుకి కలలు వస్తుందేవి. రిజల్ట్సు రాబోతున్నట్టు తాను పాసవుతావో లేదో అనే ఆందోళనతో ఉక్కిరిబిక్కిరయి చప్పున మెలుకువ వచ్చి ఇది ఉత్తి కలే అని రిలీఫ్ ఫీలవుతాడు. అప్పటి భయం ఇంకా మెదడు పొరలలో అలాగే వుందన్నమాట.

తనకు మిగుల్చుకున్న దాంట్లోనే నెల నెలా తమ్ముడికి ఓ రూపాయి ఇస్తూంటాడు కూడా,




## 4

మందులషాపులో పేపరుచూసి సీనుకి తన అనుభవం కళ్ళముందు మెదిలింది. "ఇప్పుడే ఓ గంటలో వస్తాన్ సార్" అని చెప్పి అద్దె సైకిలు తీసుకుని ఇంటికి చేరాడు.

తమ్ముడు బిక్కముఖం వేసుకుని వంటగదిలో గోడకి జారబడి కూర్చుని వున్నాడు. ముక్కు ఎగ బీలుస్తున్నాడు మధ్య మధ్య.

"తమ్ముడూ ఇలారా" అని పిల్చాడు సీను.

తల్లి సీను గొంతువిని "నీ రాత ఎలా ఏడిసిందో వాడి రాతా అలాగే తగలడింది తప్పాడు" అంది.

"ఏం ఫర్వాలేదు రా...రా...తమ్ముడూ" అంటూ సీను తమ్ముడి రెక్క పట్టుకుని గదిలోకి తీసుకుపోయాడు.

"పరీక్ష పోయిందని దిగులుగా వుందా?"

"చాలామంది తప్పారు"

"తప్పుతారు. ఈ సంవత్సరమేకాదు.ఎన్నేళ్ళయినా ఈ శాతం మారదు. నేను ష్యూరుగా చెబుతున్నాను.

"మరి ఇంతమంది ఎందుకు తప్పుతున్నారన్నయ్యా. వీళ్ళంతా పూర్ అంటావా"

"నాన్సెన్సు. అది అర్థంలేనిమాట. అది నేను ఒప్పుకోను.రాత్రింబగళ్ళు చదివి తప్పినవాళ్ళున్నారు. మధ్య నేను, ఇంకా చాలామంది ఏవరేజగానే వుంటారు. ఏ విద్యా విధానం అయినా ఏవరేజి విద్యార్థులను దృష్టిలో వుంచుకునే అమలుపర్చాలి. సబ్జెక్టు విషయంలో కాని పాఠ్యాంశాల సంఖ్యలోగాని, పుస్తకాల సంఖ్యలోగాని ఇప్పటి పద్ధతి ఇందుకు పూర్తిగా విరుద్ధం, ఇప్పటి విద్యా విధానం విద్యార్థులకు బలిపీఠం లాంటిదే తప్ప ప్రోత్సాహం

కరువైంది కాదు. ఇది మేధస్సు పెరగని పసి వాళ్ళకు బరువు భారం తప్పి వాళ్ళు ఆశించిన ఫలితానివ్వకపోగా నెగిటివ్ రిజల్ట్సు వస్తాయి. ఈ వూరు పర్సెంటు రిజల్ట్సు అదే ఋజువు చేస్తూంది. దీనికి అసలు కారణం ఎవరికీ పట్టటం లేదు. రాను రాను మరీ క్లిష్టం చేస్తున్నారు తప్ప ఈ బరువు తగ్గించే మార్గం ఎవరూ ఆలోచించటంలేదు. మాస్టర్లని ఆడిపోసుకోవటం అక్కడితో ఆగకుండా మాస్టర్లని ఇందుకు బాధ్యుల్ని చేసి వాళ్ళ పొట్టలు కొట్టటందాకా వీరి తెలివి తేటలు వెఱ్ఱి తలలు వేస్తున్నాయి. పత్రికలు ఇందుకు మద్దతు ఇవ్వడం మరీ దారుణం" సీను కొంత ఆవేశంగానే చెబుతున్నాడు,

"ఇంతకీ వాళ్ళేం చెయ్యాలంటావ్?" అడిగాడు తమ్ముడు.

"ముఖ్యంగా వాళ్ళు చెయ్యాల్సింది పౌర విజ్ఞానం. హిందీ అదనంగా చేర్చిన దృష్ట్యా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ నాన్ డీ టెయిల్స్ పూర్తిగా తీసెయ్యాలి. 8వ తరగతినుంచి సైన్సు రెండు పుస్తకాలుగా కాక పాఠ్యాంశాలు బాగా తగ్గించి ఒకే పుస్తకంగా 30పాఠాలకు మించకుండా తయారు చెయ్యాలి. అప్పుడు పుస్తకాల సంఖ్య 6,7 తరగతుల్లో 10నుంచి 8కి తగ్గుతుంది. 8,9తరగతుల్లో 13నుంచి 8కి తగ్గుతుంది. 10తరగతుల్లో 14నుంచి 8కి తగ్గుతుంది. 6,7తరగతుల పిల్లలకి మిశ్రమాను పాఠాలు, క్లిష్టమైన జామెంట్రీ లెక్కలు, బాలన్స్ షీటులు తయారుచేయటం, గ్రాఫ్‌లెఖ్ఖలు, ఇలాంటి వన్నీ పునః పరిశీలించి పుస్తకాలు తిరిగి రాయించాలి. ఇంగ్లీషు ప్రశ్నాపత్రంలో పేస్టు 3కి సంబంధించిన పాఠాలలోంచి 70మార్కులు ప్రశ్నలకు కేటాయించాలి. గ్రామర్‌కి గాని, జనరల్ నాలెడ్జికి సంబంధించిన ప్రశ్నలు గాని 30మార్కులకు మించకూడదు — విద్యార్థులు బట్టీపట్టే స్థాయిలో వయస్సువాళ్ళు కొబట్టి స్వబుద్ధిమీద రాయాల్సిన వాటికి ప్రశ్నాపత్రంలో 60మార్కులు కేటాయించటం ఘోరం. 10వ తరగతి వరకూ కూడా ఈ దృష్టితోనే ప్రశ్నాపత్రాలు ఇవ్వాలి 10వ తరగతి పరీక్షల్లో ఈ పద్ధతే ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని ఒక్కొక్క సబ్జెక్టుకు రెండు పరీక్ష పత్రాలు గాక ఒకటే పరీక్ష పత్రం ఉండాలి. ఈనాటి పరీక్ష పత్రాలు ఎంత ఘోరం అంటే 1976మార్చిలో జరిగిన 7వ తరగతి కామన్ పరీక్షల్లో సరళయంత్రాలు పాఠం మొత్తం రెండు ప్రశ్నలుగా విడగొట్టి చెరి అయిదు మార్కులు కేటాయించి అడిగేరు. సోషల్‌లో 11సంవత్సరాల పసి వాళ్ళని నిరక్షరాస్యతా నిర్మూలనకు సలహా ఇవ్వమని 6మార్కుల ప్రశ్న నిస్సంకోచంగా అడిగేవారు. దీన్నిబట్టి విద్యార్థుల శక్తిని, వారి వయస్సును వారు ఎలా అంచనావేసారో ఆలోచించరు. ప్రపంచంలో ఉన్నదంతా నూరిపొయ్యాలనే ఆశ తప్ప ఈ విధానంలో విజ్ఞత లేదు. ఇంత పూర్ పర్సెంట్ రావటానికి కారణం విద్యార్థుల శక్తిలోపం కాని శ్రద్ధలోపం కాదు."

"అవును అన్నయ్యా ఇంగ్లీషు, తెలుగుకి పేస్టు కాకుండా రెండు నాన్ డీ టెయిల్స్ ఎందుకు?"

"అంటే ఒక నాన్‌డీ టెయిల్ చాలనా నీ ఉద్దేశం.?"

"అహ.. మా మాష్టారు అంటుంటారు అందుకని అడిగా"

"రెండుకాదు. ఒక్కటికూడాఅదనపుభారం ఇవి పూర్తిగా తీసెయ్యాలి. ఇందాక సీను చెప్పినవన్నీ సంస్కరిస్తే చదువు వయస్సు లేని పిల్లలకి పెద్ద సమస్యగా తయారవదు. చదువు సమస్య కాకూడదు."

"నీకంటెనాకంటెవాళ్ళుచాలాపెద్దవాళ్ళుగా అన్నయ్య ఈ మాత్రంవాళ్ళకెందుకుతోచదు"

"చెప్పానుగా అదితప్ప సరయిన అంచనాలు కట్టడం తెలియదని, నాకూ ఇదంతా అయోమయంగానే ఉండేది. పైగా ఎవర్నికదిపినా ఈ పరీక్షలు, తప్పేవారు పిల్లలుతప్పుతున్నారనేవారే కానీ అది ఎంత ప్రమాదకర సూచనో వాళ్ళకి బోధపడదు."

"మరి నీకవన్ని ఎలా తెలిసాయిరాఅన్నయ్యా" ఆశ్చర్యంగా అడిగాడు తమ్ముడు.

"మా కొట్టుకి ఒకాయన వస్తూంటారు. ఆయన ఇవన్నీ భూషణంగారితో వాదిస్తుంటే విన్నాను." అన్నాడు సీను.

"అయితే నేను మళ్ళీ పరీక్షేమో కట్టినా పాసుకాలేనా అన్నయ్యా"

"కావు." కచ్చితంగా చెప్పాడు సీను.

"మరెలా?"

"ఈ ఏడాదికి ఆ బాధ తప్పదు." చదువే ప్యాసవుతే మంచిదేకాదూ. మళ్ళీ ఇంకోసారి నాన్నకొట్టే దెబ్బలకి ఓర్చుకో. తర్వాతనాన్నే దేముడయిపోయి నిన్ను ఈ నరకంలోంచి తప్పించేస్తాడు."

"అంటే?"

"నన్ను కుదిర్చినట్టుగానే నిన్నూ ఏ షాపులోనో చేర్పిస్తాడు,

తమ్ముడి ముఖంలో అంత సంతోషం కనబడ లేదు.

"ఏం నీకు అర్థం కాలేదా" అడిగాడుసీను.

"అహ బోధ పడింది. ఏడాదిపాటు నాకీ శిక్ష తప్పదుగదా అని."


Phone : 75639

విజయవాడ, గవర్నరుపేట, విజయాటాకీసు సెంటరులో

**రిట్జి రెస్ట్ హౌస్** అనే విశ్రాంతి భవనం

విశాలమైన గదులు, బాత్, లాన్ అటాచ్డ్, సింగిల్, డబుల్ రూమ్‌లు ఆధునిక ఉపకరణములతో మిక్కిలి సౌకర్యంగా ఉండును.

ఒకసారి దయచేసిన తమకే తెలియగలదు.

ప్రో॥ తిమిరి మల్లిఖార్జునరావు

తప్పకుండా తప్పతుందిచూస్తుండు. నాన్న దేముడై పోయి నిన్ను ఈ నరకంనుంచి బయట పడేస్తాడు."

"వెధవల్లారా! ఇద్దరూ గదిలో చేరి మీరి ద్దరూ చేసే గూడు పుఠాణీ పెద్దవెధవ్వి ఇద్దరూ నువ్వు చెప్పేది? నువ్వు చెడింది చాలక వాడిని కూడా చెడగొట్టాలనా వాడికి బోధ చేస్తు న్నావు చదువుకుని బాగుపడమని చెపితే నేను రాక్షసుణ్నా. ఇప్పుడు దేముడ్నా" అంటూ ప్రవేశించారు రంగనాధంగారు.

గుండెలు గుభెల్లు మన్నాయి ఇద్దరికీ.

తల్లీ తండ్రీ తనమాట వింటున్నారని తెలుసుకున్న సీను "నేనేమీ తప్పు మాట్లాడ లేదు" అని గొణుగుకుంటూ షాపుకు వెళ్ళి పోయాడు.

తల్లి, తండ్రి ఇద్దరూ వంట గదిలోకి చేరారు.

"అవునండీ అన్ని పుస్తకాలేమిటండీ వేలెడేసి కుర్రకుంకలకి" అందావిడ.

"పిల్లలకి లోకజ్ఞానం, భాషాజ్ఞానం బాగా పెరగాలసి"

"అన్నీచదవటం అంటే పిల్లలకి బరువు భారం కాదుటండీ. అయినా తెలియక అడుగు తాను. మీరు చదువుకునేటప్పుడు ఇన్ని పుస్త కాలున్నాయిటండీ."

"అబ్బే! మేం చదువు కునేటప్పుడు 8పుస్త కాలుండేవి."

"అయితే సగానికి సగం పెంచారన్న మాట."

రంగనాధం గారికి పెద్దకొడుకు వాదన విన్నప్పుడే కొంత కదలిక లాంటిది జరిగింది. భార్య సమర్ధన సబబుగానే తోచింది. కొడు కుని కొట్టినందుకు పుట్టెడుబాధ ముంచుకు వచ్చింది.

"అవుననుకో బరువు భారమే. కాదనను.. కాని మనం ఏం చెయ్యగలం... ఫేన్‌చెయ్యక తప్పదుగా... పిల్లలకి గట్టిగా చెప్పకపోతే ఇంకాంచెం శ్రద్ధ పట్టేదెలా?"

"కొంచం ఏవిటండీ. పక్కింటి వాళ్ళబ్బా యికి రెండు ట్యూషను పెట్టించారు. అకుర్రాడు ఆ సమానం చదువుతూనే వుంటాట్ట, అయినా తప్పాడు." అందావిడ.

రంగనాధంగారు ఈ మాటలు చిన్నవాడు వింటున్నాడేమోనని అనుమానం వచ్చి "వాడి దగ్గర ఇలా వాగేవు. బొత్తిగా చదవటంమానే స్తాడు" అన్నారు బింకంగా.

ఉన్న ఆ కాస్త బిగువుకూడా సడలిపోయే లా భార్య ఆ రెండు ముక్కలూ అనేసింది.

"ఏం పాపమో... ఏమైపోతారో ఈ పిల్లలు. ఉన్నజీవితమంతా ముందేవుంది." అవి.

❋




ఇదిగో యీ కథ లు వ్రాయడం మానేసి చౌక దుకాణం డీలర్ ఉద్యోగమన్నా చూసు కోకూడదూ? అంది మా ఆవిడ కసవూడుస్తూ మధ్యలో ఆపి నాకేసి చూస్తూ. అక్కడికి నేననుకుంటే ఇంకేమీ అభ్యంతరాలు లేనట్లు! అయినా యెంత ఘోరమైన సలహా?

'సాహిత్యకారులు నన్ను చూచి నిన్ను క్షమించెదరుగాక! సాహిత్యం చౌకదుకాణం కన్నా చౌకయి పోయిందనా?'

'కాక...మహా మండి పోతుందనా? సాహి త్యములు నన్ను క్షమించేదేటి? గొప్పికిసాహి త్యకారులు వ్రేలడం గాకపోతే; సుబ్బయ్య డీలర్ ఉద్యోగం చేయబట్టి సంవత్సరం నిండ లేదు సరిగ్గా. అంతకుముందొక పూటతింటే ఇంకోపూట పస్తుఇంట్లో. ఇప్పుడో... చేయెత్తు గోద్రెజ్ బీరువా, టేబిల్‌ఫ్యాన్, అడామొగా వాచీలు, ఖరీదయిన బట్టలు, యెందుకులే ఊరికే చెప్పుకోవడం. నువ్వి న్నేళ్ళుగా ఏం సంపాదించినట్లు? ఆయన కధలంటే మాకు చచ్చేంత ఇష్టమని యే పనీ పంగు లేనివారు రాస్తే... పత్రికల్లో ఆ ఉత్తరాలు చూసుకో వడం వుబ్బిపోవటం తప్పితే ఆ సన్నాసిగాళ్ళ కోసం యింక అదే పనిగా బతుకు తెరువు సంగతి చూసుకోకుండా కధలూ కాకరకా యలూ అంటూ... అవునూ నాకు తెలీకడుగు తాను కాకరకాయలుకూడా విరమయినై.గోగా కూడా విరమైంది. ఈ పోర కట్టలు రూపా యికి పదిచ్చేవాళ్ళు. ఇప్పుడు నాల్గు! మన పెళ్ళికాక ముందునించీ మనమ్మాయి పెళ్ళి కెదిగిన యిప్పటిక్కూడా నీ కధల కూలొక టేకద! తెల్ల కాగితాల ధర పెరిగె...యింకు ధర పెరిగె, పోస్టుఖర్చులు పెరిగె.అలెక్కని నీ కధకేమన్నా ధర పెరిగిందా దేశంలో యిప్పటికీ ధరపెరగని సరుకు వొక్క మీ కధలేనన్నమాట. ఈపాటి సిగ్గులేని ఉద్యో గానికి రచయితలంఅంటూ ఇంతలావుగర్వం. కూలి న్యాయమైంది గాకపోతే కార్మికుడు సమ్మె చేస్తాడు, మా కూలితే'యింతివ్వాలని